"మధురమైన పిల్లలూ - చదువును ఎప్పుడూ మిస్ చేయకూడదు, ఎప్పుడైతే చదివించే తండ్రిపై ఎడతెగని నిశ్చయము ఉంటుందో అప్పుడే చదువుపై అభిరుచి ఉంటుంది, నిశ్చయబుద్ధి గల పిల్లలే సేవ చేయగలుగుతారు"

ప్రశ్న:- బాప్ దాదాకు పిల్లల యొక్క ఏ విషయాన్ని విని చాలా సంతోషము కలుగుతుంది?

జవాబు:- బాబా, ఈ రోజు మేము ఫలానావారికి అర్థం చేయించాము, వారికి ఇద్దరు తండ్రుల పరిచయాన్ని ఇచ్చాము... ఈ-ఈ విధముగా సేవ చేసాము అని పిల్లలు ఎప్పుడైతే సేవా సమాచారము యొక్క ఉత్తరాలను వ్రాస్తారో, అప్పుడు బాబా ఆ ఉత్తరాలను చదివి ఎంతో సంతోషిస్తారు. కేవలం ప్రియస్మృతులు లేక క్షేమ సమాచారాల యొక్క ఉత్తరాలను రాస్తే బాబా కడుపు నిండదు. బాబా తమ సహాయకులైన పిల్లలను చూసి సంతోషిస్తారు, అందుకే సేవ చేసి సమాచారాన్ని వ్రాయాలి.

పాట:- వెళ్ళాము పద ఓ తల్లీ... (చలో చలే మా...)

ఓం శాంతి. ముళ్ళ ప్రపంచము నుండి పుష్పాల ప్రపంచములోకి వెళ్ళాలని పిల్లలకు తెలుసు. సత్యయుగీ ప్రపంచాన్ని దైవీ పుష్పము అనే అంటారు. కలియుగములో మనుష్యులు ముళ్ళ వలె ఉన్నారు. ఒకరినొకరు విసిగించుకుంటూ, దుఃఖమునిచ్చుకుంటూ ఉంటారు. పదండి, ఇప్పుడు మనం మన ఆ దైవీ పుష్పాల సుఖధామములోకి వెళ్ళాము అంటూ పిల్లలైన మీరు ఇప్పుడు సంతోషిస్తారు. అలా వెళ్ళే రహస్యాన్ని కూడా అర్థం చేసుకోవాలి. ఎప్పుడైతే బాగా చదువుకుంటారో, అప్పుడే వెళ్తారు. మొట్టమొదటైతే నిశ్చయము కావాలి - చదివించేవారు ఎవరు? ఈ విషయాలేవీ వేద-శాస్త్రాలు మొదలైనవాటిలో రాయబడి లేవు. గీతలో రాజయోగము అని రాయబడి ఉంది. ఇది రాజ్యం కొరకు ఉన్న చదువు కావున తప్పకుండా రాజ్యాన్ని సత్యయుగములో ఇస్తారు. మొట్టమొదట చదివించేవారిపై నిశ్చయము కావాలి. వీరేమీ సాధు, సత్పురుషుడు లేక మనిషి కారు. వీరు నిరాకారుడు. సర్వాత్మలకూ తండ్రి - పరమపిత పరమాత్మ. ఎవరికైతే కల్పపూర్వము వలె నిశ్చయము ఏర్పడవలసి ఉంటుందో, వారికే నిశ్చయము ఏర్పడుతుంది. పుష్పాల ప్రపంచమైన స్వర్గములోకి వెళ్ళేందుకు ప్రతి ఒక్కరిదీ తమ-తమ పురుషార్థము ఉంది అని మీరు చూస్తున్నారు. మొట్టమొదట నిశ్చయము ఉన్నట్లయితే వెంటనే చదువులో నిమగ్నమైపోతారు. శాస్త్రాలలో కృష్ణ భగవానువాచ అని వ్రాసారు, దానితోపాటు రుద్ర జ్ఞాన యజ్ఞము అని కూడా వ్రాసారు. ఇప్పుడు ఇవి జ్ఞానము యొక్క విషయాలు. కానీ మనుష్యులు శ్రీకృష్ణుడికి వెదురు మురళిని చూపించారు. నీ మురళీలో ఖుదా యొక్క ఇంద్రజాలము ఉంది అన్న గాయనము కూడా ఉంది కదా. వాస్తవానికి వెదురు మురళీలో ఈశ్వరీయ ఇంద్రజాలము ఉండదు. ఆ మురళీని నోటి ద్వారా మ్రోగించగలరు. శ్రీకృష్ణుని విషయములో బాల్యమునే చూపిస్తారు, పరస్పరం ఆటపాటలు ఆడుకుంటూ ఉంటారు. ఈ విషయాలు చాలా అర్థం చేసుకోదగినవి. ఇది తప్పకుండా రాజయోగమని అనగా రాజ్యాన్ని ప్రాప్తి చేసుకునే చదువును చదివించేవారితో యోగము అని పిల్లలు అర్థం చేసుకున్నారు. వారు సమ్ముఖముగా వచ్చి చదివిస్తారు. ఇందులో వెదురు మురళి యొక్క విషయమేమీ లేదు. ఈ విషయాలు అతీతమైనవి. నిరాకారుడైన భగవంతుడు స్వయంగా వచ్చి చదివిస్తారని ఎవ్వరికీ తెలియదు. శ్రీకృష్ణుని విషయములో కూడా - అతని మురళీలో ఖుదా యొక్క ఇంద్రజాలము ఉంది అని అంటారు. అంటే ఆ ఖుదా పేరు అనే కదా. శ్రీకృష్ణుడిని ఖుదా అని అనరు. ఖుదా ఖుదాయే, వారినే ఇంద్రజాలికుడు అని అంటారు. ఆ ఇంద్రజాలికుడు స్వయంగా వచ్చి ఇంద్రజాలాన్ని చూపిస్తారు, సాక్షాత్కారాలు చేయిస్తారు, అంతేకాక ఉన్నత పదవిని ప్రాప్తి చేయించేందుకు చదివిస్తారు. మీరా కూడా వైకుంఠాన్ని చూసారు మరియు నాట్యం చేసారు, కానీ ఆమె రాజయోగాన్ని నేర్చుకోలేదు. రాజయోగ విషయము ఏ శాస్త్రములోనూ లేదు. మీరాను చదివించేవారు ఎవ్వరూ లేరు. మీరా పేరు కూడా భక్త మాలలో ఉంది. ఇది జ్ఞాన మాల. రాత్రికి, పగలుకు ఉన్నంత తేడా ఉంది. మనం ఎంతగా జ్ఞానాన్ని తీసుకుంటామో అంతగా ఉన్నతముగా అవుతాము అని మీరు అర్థం చేసుకున్నారు. తప్పకుండా భక్త మాల కూడా ఉంది, వారిలో కూడా నంబరువారుగా ఉన్నారు. వారి పేర్లు అయితే ప్రసిద్ధమైనవి. ఈ జ్ఞానం ఎవ్వరిలోనూ లేదు. అందుకే ఈ జ్ఞానాన్ని ఇచ్చేవారు అథారిటీ కల ఆ తండ్రే అని అర్థం చేయించాలి. వారి గురించే ఏమంటారంటే - బ్రహ్మ ముఖ కమలము ద్వారా బ్రాహ్మణులను రచించి వారికి అన్ని వేద-శాస్త్రాల సారాన్ని వినిపిస్తారు అని. శివబాబాకు శాస్త్రాలను చూపించలేరు, ఎందుకంటే వారు నిరాకారుడు. కావున బ్రహ్మ ద్వారా అర్థం చేయిస్తారు. ఈ యుక్తిని రచించారు. కానీ ఈ విషయాలన్నింటినీ అర్థం చేయించేవారు వారొక్కరే. బ్రహ్మ ద్వారా సారాన్ని తెలియజేస్తారు అన్నట్లు చూపిస్తారు కూడా, అంటే తప్పకుండా అర్థం చేయించేవారు ఇంకెవరో

ఉన్నారు కదా. ఇప్పుడు మీరు ప్రాక్టికల్ గా చూస్తున్నారు, జ్ఞానసాగరుడైన శివబాబా, మనకు తండ్రి కూడా, వారు సమ్ముఖముగా కూర్చున్నారు. వారు భారత్ లోనే వస్తారు మరియు తప్పకుండా ఎవరో ఒకరి శరీరములోకి వస్తారు. అది ఈ బ్రహ్మ శరీరము. ప్రజాపిత బ్రహ్మ ఉండడం కూడా తప్పనిసరి. తప్పకుండా ప్రజాపిత బ్రహ్మ ద్వారానే తండ్రి వచ్చి బ్రాహ్మణ ధర్మాన్ని రచిస్తారు. ధర్మము ఏ విధంగా రచింపబడుతుంది? ఇది కూడా మీకు తెలుసు. మీరు ప్రాక్టికల్ గా బ్రహ్మకు సంతానము. మేము బ్రాహ్మణ, బ్రాహ్మణీలము అని మీరు అంటారు. మీరు తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నారు. అనుచరులు ఎప్పుడూ వారసత్వాన్ని తీసుకోలేరు. పిల్లలే తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటారు. మీరు వచ్చి అనంతమైన పిల్లలుగా అయ్యారు. క్రైస్టుకు అనుచరులు అని అంటారే కానీ పిల్లలు అని అనరు. అలాగే బుద్ధుడికి, గురునానక్ కు అనుచరులు అని అంటారే కానీ పిల్లలు అని అనరు. ఇక్కడ మీరు పిల్లలు. ప్రజాపిత కూడా తండ్రి అవుతారు మరియు శివబాబా కూడా తండ్రి అయ్యారు. వారు నిరాకారుడు, ఈ సాకారుడు వేరు. ఈ సాకారుని ద్వారానే శివబాబా పిల్లలను రచించారు. ఇప్పుడు మీలో కూడా కొందరికి దృఢమైన నిశ్చయము ఉంది, కొందరికి లేదు. లాటరీ చాలా పెద్దది.

మీరు మీ శరీర నిర్వహణార్థము కర్మలు కూడా చేయాలి మరియు ఈ జ్ఞానాన్ని కూడా నేర్చుకోవాలి. ఆ చదువులో చాలా కష్టపడాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా - ఒక ఘడియ, అర్ధ ఘడియ తప్పకుండా చదవండి అని తండ్రి అంటారు. అచ్ఛా, ఒకవేళ ఏ కారణం చేతనైనా రోజు చదవలేకపోతే మొదట ఏడు రోజులు చదివి ఆ తర్వాత మురళి ఆధారముపై నడవవచ్చు. లక్ష్యాన్ని పట్టుకున్నారు, ఇక మిగిలిన శాఖలు, కొమ్మలు, ఆకులు మొదలైనవాటిని అర్థం చేసుకోవాలి. ఇదంతా చక్రములో వచ్చేస్తుంది. మీకు 84 జన్మల రహస్యాన్ని కూడా అర్థం చేయించారు. వృక్షములో విస్తారముగా ఉంది, చక్రములో సార రూపములో ఉంది. ఇవి వెరైటీ మనుష్య సృష్టి యొక్క ధర్మాలు అని అర్థం చేయించారు కూడా. మొదట ఒకే ధర్మం ఉంటుంది, ఆ తర్వాత వృద్ధి జరుగుతుంది. పునాది ఏ విధంగా వెలువడుతుంది అంటూ వృక్షాన్ని కూడా చూపించారు. ఇది ఎంత సహజమైన రహస్యము! డ్రామాను మరియు వృక్షాన్ని అర్థం చేసుకోవాలి, బుద్ధిలో ధారణ చేయాలి మరియు ఇతరులకు అర్థం చేయించాలి. ఇద్దరు తండ్రుల పాయింటునైతే తప్పకుండా అర్థం చేయించాలి. అనంతమైన తండ్రి నుండి స్వరాజ్యం లభిస్తుంది, అందుకే రాజయోగాన్ని తప్పకుండా నేర్చుకోవాల్సి ఉంటుంది. పరమపిత పరమాత్మయే స్వర్గ స్థాపన చేస్తారు, దానిని కృష్ణపురి అని కూడా అంటారు. కంసపురిలో కృష్ణపురి స్థాపించబడదు, అందుకే సంగమయుగాన్ని పెట్టారు. పిల్లలైన మీ కొరకు ఇది సంగమయుగము, మిగిలినవారందరికీ ఇది కలియుగము. మీరే సంగమము నుండి మళ్ళీ సత్యయుగములోకి వెళ్ళనున్నారు, ఈ నిశ్చయము కావాలి. ఇప్పుడు మనం సంగమములో ఉన్నాము. సంగమయుగము గుర్తున్నట్లయితే సత్యయుగము కూడా గుర్తుంటుంది మరియు సత్యయుగాన్ని స్థాపించేవారు కూడా గుర్తుంటారు. కానీ ఘడియ-ఘడియ మర్చిపోతారు. ఇప్పుడు మనం సంగమములో ఉన్నామని, అనంతమైన తండ్రి కల్పము యొక్క సంగమయుగములోనే వస్తారని మీరు అర్థం చేసుకున్నారు. గీతలో పొరపాటు చేసారు. గీతతో కేవలం భాగవతము, మహాభారతము మొదలైనవాటికి మాత్రమే సంబంధం ఉంది.

తండ్రి అర్థం చేయిస్తారు - మీరందరూ సీతలు, నేను రాముడిని. మీరు రావణ రాజ్యం రూపీ లంకలో పడి ఉన్నారు, అంతేకానీ ఆ లంకలో కాదు. అక్కడ రావణ రాజ్యం ఉండేదని ఏమీ కాదు. సత్యయుగములో లంక మొదలైనవి ఉండవు. అటువైపు బౌద్ధ ధర్మం ఉంది. ఇప్పుడు బౌద్ధ ధర్మం బాగా వ్యాపించియుంది. భారత్ మొదట పూర్తిగా పవిత్రముగా ఉండేదని, సుఖ-శాంతులు ఉండేవని, ఒక్క దేవీ-దేవతా ధర్మమే ఉండేదని పిల్లలకు అర్థం చేయించడం జరిగింది. వీరు మన అనంతమైన తండ్రి అని, వీరి నుండి వారసత్వాన్ని తీసుకోవాలి అని మొట్టమొదట ఈ నిశ్చయము దృఢంగా ఉండాలి. పురుషార్థములో ఎప్పుడూ పొరపాటు చేయకూడదు. నిశ్చయము లేకుండా పురుషార్థాన్ని కూడా ఎలా చేస్తారు? తండ్రి చదివిస్తారు, వారి ద్వారా స్వర్గము యొక్క సదా సుఖ వారసత్వము లభిస్తుంది, ఇది తప్పకుండా జరుగుతుంది. స్కూల్లో నిశ్చయము లేకుండా, లక్ష్యము-ఉద్దేశ్యము లేకుండా కూర్చుంటారా. అక్కడ సబ్జెక్టులు ఎన్నో ఉంటాయి, అవకాశము ఉంటుంది. ఇక్కడైతే ఒకే సబ్జెక్ట్ ఉంది. ఒకే ఒక్క సబ్జెక్ట్ ద్వారా ఎంత పెద్ద రాజధాని స్థాపన అవుతుంది. ఎవరైతే చదువుకోరో వారు చదువుకున్నవారి ముందు తల వంచుతారు. ప్రజలలో కూడా మంచి ప్రజలు ఎవరైతే ఉంటారో, వారి ముందు తక్కువ పదవి కల ప్రజలు తల వంచుతారు. ప్రజలు కూడా నంబరువారుగా ఉన్నారు కదా. కొందరు పేదవారిగా, కొందరు షావుకార్లుగా ఉన్నారు, ఒకరు మరొకరితో కలవరు. ఈ డ్రామా ఎలా ఉందో చూడండి! మనుష్యులందరి రూపురేఖలు పాత్రను అభినయించేందుకు డ్రామాలో నిశ్చితమై ఉన్నాయి. ఇవి ఎంత గుహ్యమైన విషయాలు, వీటిని ధారణ చేసి యథార్థ

రీతిలో అర్థం చేయించాలి. అందరూ అయితే అర్థం చేయించలేరు. ఎంత మంచి విషయాలను అర్థం చేయిస్తారు. నిశ్చయములోనే విజయము ఉంది. నిశ్చయము ఉంటేనే చదువుకుంటారు. కొందరైతే సంశయబుద్ధి కలవారిగా అయి చదువును వదిలేస్తారు. ఓహో మాయ, వెంటనే తుఫానులు సృష్టించి సంశయములో పడేస్తుంది. సంశయబుద్ధి వినశ్యంతి. పైకి ఎక్కితే వైకుంఠ రసానుభూతిని పొందుతారు, పడిపోతే ముక్కలు-ముక్కలుగా అయిపోతారు. తేడా అయితే ఎంతో ఉంది. పడిపోతే పూర్తిగా చండాలునిగా అయిపోతారు, పైకి ఎక్కితే పూర్తిగా చక్రవర్తిగా అవుతారు. మొత్తమంతా చదువుపై ఆధారపడి ఉంది. నిరాకారుడు శిక్షకునిగా ఎలా అవుతారు అన్నది ఇంతకుముందు ఎప్పుడైనా విన్నారా! ఇప్పుడు శివబాబా ద్వారా మీరు వింటారు. నేను మీ తండ్రిని, పతిత-పావనుడిని కూడా అని మీకు ఇప్పుడు నిశ్చయము కలిగింది. నన్ను నాలెడ్జ్ ఫుల్ అని కూడా అంటారు. జ్ఞానం ద్వారా చక్రవర్తి రాజుగా అవ్వాలి, ఈ నిశ్చయం ఉండాలి కదా. నిశ్చయములోనే మాయ విఘ్నాలు వేస్తుంది. శత్రువు ఎదురుగా నిలబడి ఉన్నారు. మాయ మన శత్రువు అని, అది ఘడియ-ఘడియ మోసగిస్తుంది అని, చదువులో సంశయాన్ని కలిగిస్తుంది అని మీకు తెలుసు. సంశయములోకి వచ్చి చాలామంది పిల్లలు చదువును వదిలేస్తారు. చదువును వదిలేసారంటే తండ్రిని, టీచరును, సద్గురువును కూడా వదిలేసినట్లే. ఆ గురువులు మారుతూ ఉంటారు. అనేక గురువుల వద్దకు వెళ్తూ ఉంటారు. ఇక్కడ వీరు ఒక్కరే సద్గురువు. వీరు తమ మహిమను చేసుకోరు. తండ్రి తమ పరిచయాన్ని ఇస్తారు. భక్తులు - శివాయ నమః, నీవే తల్లివి, తండ్రివి... అని పాడుతారు కదా. కానీ వారికేమీ తెలియదు, కేవలం అలా అంటూ ఉంటారు, పూజ చేస్తూ ఉంటారు. శివుడు ఎవరు అన్నది ఇప్పుడు మీరు తెలుసుకున్నారు. శివుని తర్వాత బ్రహ్మా-సరస్వతులు ఉన్నారు. లక్ష్మీ-నారాయణులు ఆ తర్వాత వస్తారు. మొదట శివబాబా, ఆ తర్వాత బ్రహ్మా, విష్ణు, శంకరులు. తండ్రి అంటారు, నేను మొట్టమొదట బ్రహ్మాలోకి ప్రవేశిస్తాను, ఇతడిని మొదట రచిస్తాను. బ్రహ్మా ద్వారా స్థాపన, ఆ తర్వాత బ్రహ్మాయే విష్ణువుగా అయి పాలన చేస్తారు. ఈ పాయింట్లన్నింటినీ నోట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఎవరికైనా అర్థం చేయించేందుకు ప్రయత్నించాలి. కొందరు చాలా బాగా అర్థం చేయిస్తారు. బాబా విషయము వేరు. ఒక్కోసారి శివబాబా అర్థం చేయిస్తారు, ఒక్కోసారి వీరు కూడా అర్థం చేయిస్తారు. మీరు ఎల్లప్పుడూ - శివబాబా అర్థం చేయిస్తున్నారు అనే భావించండి. శివబాబాను స్మృతి చేయడం ద్వారా వికర్మలు వినాశనమవుతాయి. శివబాబా వీరి ద్వారా కొత్త-కొత్త పాయింట్లను వినిపిస్తారని మీరు భావించండి. చాలా యుక్తిగా అర్థం చేయిస్తారు, మరి పిల్లలు అర్థం చేసుకోవాలి కూడా. మొదటైతే నిశ్చయాన్ని ఏర్పరచుకోవాలి. ఏడు రోజుల్లో కూడా రంగు బాగా అంటుకోగలదు. కానీ మాయ కూడా చాలా చురుకైనది కదా. తండ్రి అయిన పరమపిత పరమాత్మ స్వర్గ రచయిత కావున తప్పకుండా వారే రాజయోగాన్ని నేర్పించి ఉంటారు అని మొట్టమొదట నిశ్చయము కూర్చోవాలి. శ్రీకృష్ణుడు నేర్పించలేరు. అతను రావడమే సత్యయుగములో వస్తారు. స్వర్గ రచయిత శివబాబా. ఒకవేళ శ్రీకృష్ణుని తనువులోకి వచ్చారు అని ఎవరైనా అన్నా సరే, శ్రీకృష్ణుడైతే అదే రూపములో మళ్ళీ రారు. అతను రావడమే సత్యయుగములో వస్తారు. బాబా అయితే ఎవరి గర్భము ద్వారా జన్మ తీసుకోరు. వీరి తనువులోకి ప్రవేశించి - వీరికి నేను బ్రహ్మా అన్న పేరును ఎందుకు పెట్టాను అంటూ వీరి పరిచయాన్ని కూడా ఇస్తారు. వీరే ప్రారంభం నుండి అంతిమము వరకు పాత్రను అభినయిస్తారు. మీకు కూడా చాలా మంచి-మంచి పేర్లు పెట్టారు. ఎంతమంది పిల్లలకు పేర్లు వచ్చాయి. అద్భుతము కదా, వెంటనే 200-250 మంది పేర్లు వచ్చాయి. ఇన్ని పేర్లు అయితే ఇక్కడి బ్రాహ్మణులు ఇవ్వలేరు. సందేశీ వెంటనే పేర్లు తీసుకువచ్చారు. అనంతమైన తండ్రి ఆ పేర్లను పెట్టారు. ఇది అద్భుతము. అద్భుతమైన తండ్రి, అద్భుతమైన లక్ష్యము-ఉద్దేశ్యము.

మీరు రాజులకే రాజులుగా అవుతారు. లక్ష్మీ-నారాయణుల చిత్రము చాలా స్పష్టంగా ఉంది. పైన త్రిమూర్తి చిత్రము చాలా కరక్టుగా ఉంది. 84 జన్మలను కూడా తప్పకుండా తీసుకోవాలి. కలియుగ అంతిమము పతితము, సత్యయుగ ఆది పావనము. బాబా, మేము కూడా ఈ చిన్న-చిన్న కరపత్రాలను ముద్రించాము అని పిల్లలు సేవా ఋజువును చూపించాలి. పైన శివుడు, త్రిమూర్తి మరియు ఇద్దరు తండ్రుల పరిచయము ఉండాలి. ఈ పాయింటు తప్పకుండా ఉండాలి. ఇటువంటి కరపత్రాలను ముద్రించి బాగా సేవ చేసి సమాచారాన్ని ఇవ్వాలి, అప్పుడు తండ్రి హృదయంపైకి ఎక్కుతారు. కేవలం క్షేమ-సమాచారాల ఉత్తరం వ్రాయడం కాదు. సేవ చేసి - బాబా, ఈ-ఈ సేవను చేసాము అని సమాచారము వ్రాయాలి. కేవలం ప్రియస్మృతులను వ్రాసినట్లయితే బాబా కడుపు ఏం నిండుతుంది. ఈ రోజు ఫలానావారికి అర్థం చేయించాము, ఈ రోజు పతికి సేవ చేసాము, అతను చాలా సంతోషించారు, ఇలా-ఇలా సేవ చేసాము - అని బాబాకు సమాచారం వ్రాయాలి. ఇద్దరు తండ్రుల పాయింటు ముఖ్యమైనది. అనంతమైన తండ్రి స్వర్గ రాజ్య భాగ్యాన్ని ఇస్తారు. మీరు ఎంత మధురాతి-మధురమైన పిల్లలు. తండ్రి అర్థం చేయిస్తారు, వీరంతా దత్తత తీసుకోబడిన పిల్లలు. ఇంతమంది ఉన్నారంటే తప్పకుండా దత్తత తీసుకోబడ్డ పిల్లలే అవ్వగలరు. వారు ధర్మములో అనుచరులుగా ఉంటారు. ఇక్కడ మీరు పిల్లలు, తండ్రి కూడా ఇటువంటి పిల్లలను చూసి సంతోషిస్తారు. వీరంతా నా

పిల్లలు. ఇప్పుడు అంతిమ పాత్రను అభినయిస్తున్నారు. స్వర్గ స్థాపనలో సహాయం చేయడానికి నాకు సహచరులుగా అయ్యారు. ఇది రుద్రుడైన శివబాబా యొక్క రాజస్వ అశ్వమేధ జ్ఞాన యజ్ఞము. శివబాబా స్వర్గ స్థాపనను ఎలా చేస్తారు? మొదట బ్రహ్మ మరియు బ్రాహ్మణుల ద్వారా రుద్ర జ్ఞాన యజ్ఞాన్ని రచిస్తారు, దాని ద్వారా స్వర్గ స్థాపన జరుగుతుంది. కావున తప్పకుండా బ్రాహ్మణులే యజ్ఞాన్ని సంభాళించాలి. అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. నిశ్చయబుద్ధి కలవారిగా అయి చదువును చదవాలి. ఎప్పుడూ ఏ విషయంలోనూ సంశయం రానివ్వకూడదు. నిశ్చయములోనే విజయం ఉంది.

2. తండ్రికి సహచరులుగా అయి స్వర్గ స్థాపనలో పూర్తి సహాయకులుగా అవ్వాలి. యజ్ఞాన్ని సంభాళించే పక్కా బ్రాహ్మణులుగా అవ్వాలి.

వరదానము:- జ్ఞాన స్వరూపులుగా అయి కర్మ సిద్ధాంతాన్ని గుర్తించి నడుచుకునే కర్మబంధనముక్త భవ

చాలామంది పిల్లలు ఆవేశంలోకి వచ్చి అన్నింటినీ వదిలేసి, పక్కకు తప్పుకుని తనువుపరంగా దూరమవుతారు, కానీ మనసు యొక్క లెక్కాచారాలు ఉన్న కారణంగా అవి లాగుతూ ఉంటాయి, బుద్ధి అటువైపుకు వెళ్తూ ఉంటుంది, ఇది కూడా ఒక పెద్ద విఘ్నంగా అవుతుంది. అందుకే ఎవరి నుండైనా పక్కకు తప్పుకోవాలన్నా మొదట నిమిత్త ఆత్మలతో వెరిఫై చేయించుకోండి ఎందుకంటే ఇది కర్మ సిద్ధాంతము. బలవంతంగా తెంచుకుంటే మనస్సు పదే-పదే అటువైపుకు వెళ్తూ ఉంటుంది. కావున జ్ఞాన స్వరూపులుగా అయి కర్మ సిద్ధాంతాన్ని గుర్తించండి మరియు దానిని వెరిఫై చేయించుకోండి, అప్పుడు సహజంగా కర్మబంధనాల నుండి ముక్తులు అవుతారు.

స్లోగన్:- మీ స్వమానమనే సీటుపై సెట్ అయి ఉన్నట్లయితే మాయ మీ ముందు సమర్పితమవుతుంది.